


(మొదటిపేజీ తరువాయి) అని ఆలోచిస్తే... మన బ్రతుకులలో భౌతికంగా ఎన్నో బంధకాలు కనబడ్తాయి. వాటిని మనకున్న తెలివితోను, ధనంతోను, ఎదుటివారి సహాయంతోను పరిపరి విధాలుగా విడిపించుకొనుటకు ప్రయత్నిస్తాము. కొన్నిటి నుండి విడిపించ బడుతుంటాము. మరికొన్నిటినుండి విడిపించుకొనుటకు శాయశక్తులా ప్రయత్నిస్తుంటాము. ఇవన్నీ భౌతిక సంబంధాలకు చెందినవి మాత్రమే. ఆధ్యాత్మికులైన వారు అనగా దేవుని నమ్మేవారు విడిపించుకొనుటకు ప్రయత్నించేది తమ తమ పాపక్రియల ద్వారా సంక్రమించిన పాపాల నుండి మాత్రమేనని సులువుగా చెప్పవచ్చు. ఆధ్యాత్మికులెవరైనా తమ పాపబంధకాలనుండి విమోచింపబడుటకు ఈ లోకంలో అనేక రకాలుగా ప్రయత్నించుట జగమెరిగిందే. అటువంటి వాటిలో 'బలులు' అర్పించుట ఒకభాగం. బలులు అర్పించుట వలన ఏం జరుగుతుందని ప్రశ్నిస్తే... రక్తం చిందింపబడుతుందని తద్వారా మన పాపాలు క్షమింపబడతాయని చెప్తుంటారు. అదే నిజమైతే ఏదైనా ఒక జంతువును నేడు బలిచ్చామనుకుందాం! అంటే నేటివరకు మనం చేసిన పాపాలు క్షమించబడి తుడిపివేయబడ్డాయనుకుందాం. మరలా మనం బలిచ్చేదెప్పుడు? కొన్ని రోజుల తర్వాత అనుకుందాం! అంటే నేటి నుండి కొన్ని రోజుల వరకు మనం చేసిన పాపాలు నిలిచే ఉంటాయి కదా. అటువంటప్పుడు నేటినుండి మరలా మనం బలి ఇచ్చేరోజు మధ్యలో మనం మరణం ఉంటే? ఆలోచించాలి! పాపాలతో మనం పోయేది నరకానికే కదా. నేడు లోకంలో ఎవరెన్ని బలులిచ్చినా యజ్ఞయాగాదులు నిర్వహించినా పుణ్యకార్యాలు చేసినా అవన్నియు మనల్ని పాపభీతి నుంచి విమోచించి పరలోకానికి చేర్చుటకే అని నమ్ముతున్నాం. కాబట్టి మనల్ని మన పాపాల నుండి విమోచించి నరకాగ్ని శిక్షనుంచి తప్పించు రక్షణ మార్గం ఎరుగుట అవశ్యమేగదా. నిరంతరం మనల్ని రక్షించే బలి ఏదైన ఉందాయని వెతికితే... చరిత్రలో అందుకు సాక్ష్యంగా ప్రభువైన యేసుక్రీస్తు బలియైన వైనం కనబడుతుంది. పరలోకపు దేవుడు దానికి నిదర్శనంగా పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించిన లేఖనాన్ని, దాని భావాన్ని చూద్దామా...

మనందరికి తండ్రియు మహోన్నతుడైన దేవుడు చేసినకార్యం కనబడుతుంది. పరిశుద్ధుడైన యేసుక్రీస్తు రక్తం చిందించి ఆయన యందలి విశ్వాసముంచువారికి ఆ రక్తంచే అనుక్షణం పాప క్షమాపణను తండ్రియైన దేవుడు అనుగ్రహించి యున్నాడని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. అందువల్లే క్రైస్తవులందరు తమ బ్రతుకులను భూమిపై చాలించి 'నిద్రించిన' తర్వాత అనగా లోక దృష్టిలో మరణానంతరము పరలోకంలో ఉంటామని నమ్ముతారు. ఇది పరిశుద్ధ గ్రంథం బోధించిన ఆధ్యాత్మిక సత్యం. దానికి సాక్ష్యమే ఈ వచనం...

**పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండిబంగారములవంటి క్షయవస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని 'అమూల్యమైన రక్తముచేత' అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లవంటి 'క్రీస్తురక్తము చేత' విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా?** ★

క్రైస్తవులందరు ప్రభువైన యేసుక్రీస్తు చిందించిన రక్తం వల్ల తమ పాపాలు ప్రతినిత్యం కడుగబడతాయని సంపూర్ణ విశ్వాసం కలిగుంటారు.

ఆ రక్తం అమూల్యమైనదని పరిశుద్ధ గ్రంథం చెప్తుంది. అనగా మూల్యం (విలువ) కట్టలేనిదని అర్థం. నిజమేకదా మన పాపాల్ని కడిగి పరలోకాన దేవుని సన్నిధికి చేర్చే పరిశుద్ధ రక్తానికి విలువ కట్టుట ఎవరికి సాధ్యం! యేసు చిందించిన రక్తం ఎవరికోసం? సర్వలోకుల పాప ప్రాయశ్చిత్తార్థం కోసం అంటుంది పరిశుద్ధ గ్రంథం. 'సర్వలోకులు దేవుని పిల్లలే'. తన పిల్లలందరు భూమిపై తమ యాత్ర ముగిసిన తర్వాత తన చెంతకే చేరాలన్నది దేవుని అభీష్టం. నరకానికి ఎవరూ పోరాదన్నదే ఆయన చిత్తం. ప్రభువైన యేసుక్రీస్తు రక్తం లోకంలో గల అందరికి వర్తిస్తుంది. అందుకు ఓ రుజువే ఈ క్రింది వాక్యం.

**ఆయనే (యేసుక్రీస్తే) మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు 'సర్వలోకమునకును' శాంతికరమైయున్నాడు.** ★

యేసు ఏ ఒక్కరికోసమో తన పరిశుద్ధ రక్తం చిందింపలేదు. అందరికోసం చిందించారని ఎరగాలి. అలా ఎందరు ఎరుగుదురో వారందరి పాపాలను కడిగివేయుటకు యేసు రక్తం ఉపకరిస్తుంది. యేసురక్తమును గూర్చి పరిశుద్ధ గ్రంథం చెప్పిన ఇంకొక వచనం చూద్దాం.

**దేవుడు వెలుగైయున్నాడు... ఆయన వెలుగు లోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన 'యేసు రక్తము' ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.** ★

దేవుని మహాకృపవలన క్రైస్తవులమైన మనం పాపాలనుండి విమోచింప బడుతున్నాం. దినదినం మన బ్రతుకులలో మార్పులు లోకానికి చూపుతున్నాం. అందును బట్టి దేవునికే మహిమ. మార్పులు చూపని బ్రతుకులు క్రీస్తును ఘనంగా లోకానికి కనబర్చలేవని మనం అనుక్షణం గుర్తుంచుకోవాలి.

పారంపర్యాచారాలను గైకొంటూ 'పండగ దినాలంటూ' ఏవో కొన్ని రోజులను నిర్ణయించు కొనువారు క్రీస్తును ఘనపర్చుట అసాధ్యం! అట్టివారి వలన లోకానికి వేడుక మాత్రమే. తద్వారా అనేక ప్రశ్నలు ఉత్పన్నమై వాటికి జవాబు చెప్పలేక సతమతమైపోవుట తథ్యం. జాగ్రత్త సుమా! క్రైస్తవులుగా మీరెటువంటి కోవకు చెందినవారోయని మీకై మీరే ఆలోచించుకోవాలి. గతించిన రోజుల్ని, అప్పటి అమాయకపు బోధల్ని, దేవుని జ్ఞానాన్ని వివేకంతో అర్థం చేసుకోలేని వారి మాటల్ని బట్టి ఇప్పటి మన జీవితాలు క్రీస్తులో కొనసాగరాదు. ఏది దేవుని దృష్టిలో నిజం? ఏది అబద్ధం. అని పరిశుద్ధ గ్రంథంను పరిశీలిస్తూ గ్రహించాలి. దేవుని దృష్టిలో అది అబద్ధమైతే ఇప్పటి వరకు మనం ఎన్నాళ్లు అనుసరించినా విడిచి పెట్టుటకు సంకోచించరాదు. ఇన్నాళ్ళు ఇలాగే చేసాంకదా ఇప్పుడు మారుటెందుకు అనే ఆలోచనే రాకూడదు. ఎందుకంటే మనం చిన్నప్పుడు చూచినవి ఇప్పుడలాగేలేవు. ప్రతి వస్తువూ దినదినం మార్పు చెందుతూ నూతన పోకడలకు పోతుంది. వాటిని ఇష్టపడుతూ మనం వాడుతున్నాం. దేవుని వాక్యం మాత్రం నిజం తెలిసిన తర్వాతైనా మారుటకు ఇష్టపడాలి కదా! జీవనంలో అనేక మార్పులకు నూతనత్వానికి ఇష్టపడిన మీరు నా వాక్యం విషయంలో కొత్తకొత్త విషయాలు బయల్పరుస్తుంటే మారరా? అని దేవుడు ప్రశ్నిస్తే జవాబుండాలి కదా. కాబట్టి లేఖనాల్లో అనేక ఆధ్యాత్మిక మర్మాలు అవసరాన్ని బట్టి దేవుడు బయల్పరుస్తుంటారని గ్రహించాలి. వాటిని విభేదించక, చెప్పినవారు చిన్నవారని, పనికిమాలిన వారని సంకోచించక లేఖనాలతో సరిచూడాలి. అవి నిజమైతే వెంటనే బ్రతుకుల్లోను, బోధల్లోను లేఖనానుకూలంగా మార్పుకు చోటివ్వాలి. అట్టివారే లోకంలో క్రీస్తుకు మహిమగా జీవించగలరు. తమ కుటుంబాలతో సహా ప్రభువైన యేసుక్రీస్తును మహిమపరచగలరు. అట్టివారి ప్రతిపాపము అనుక్షణం యేసురక్తంతో కడుగబడి పవిత్రపరచబడుతుందని గ్రహించాలి. ఇది లేఖనసత్యం. 'క్రైస్తవులందరు ఆచారములను పాటించక ప్రతిక్షణం ప్రభువునందు ఆనందించాలి'. దేవుని దృష్టిలో అంతా సమానమే. ఆయనకు ఎటువంటి పక్షపాతము లేదు. అందరూ ఆయనకు సమానులే. చాలామంది ఒక రోజు మంచిదని ఇంకొక రోజు చెడ్డదని భావిస్తుంటారు. మానవులకు ఆచార వ్యవహారాలు ఎక్కువైపోతాయని 'భవిష్యత్తు ఎరిగిన దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు పుట్టిన దినం, మరణించిన దినం, మరణాన్ని జయించి తిరిగి లేచిన దినం లోక చరిత్రలో మరుగుచేసినట్లు గ్రహించగలం'. వాటిని చరిత్రకారులతోగాని, ఆనాటి పరిశుద్ధ గ్రంథం వ్రాసిన వారితో గాని వ్రాయిస్తే ఈ లోకం ఆయన్ను ఆ మూడుదినాలే మహాఘనపర్చేది. అవి వ్రాయించకపోయినా ఇంతగా ఘనపరుస్తుంటే అవి వ్రాయిస్తే ఇంకెంత ఘనపర్చేదో ఆలోచిస్తేనే భయమేస్తుంది. క్రైస్తవులు 'దినములు' పాటించరాదు.

**మీరు దినములను మాసములను ఉత్సవ కాలములను సంవత్సరములను ఆచరించు చున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.** ★

పైలేఖనం క్రీ.శ. మొదటి శతాబ్ధంలోనే వ్రాయబడింది. మనం ఇప్పటికి అలాగే చేస్తే లేఖనాలను గౌరవించినట్లా? అగౌరవించినట్లా? ఆలోచించాలి. మనం లోకాన యేసు క్రీస్తుకు సాక్షులంగా కనబడాలి. ఆయన సర్వలోకులను వారి పాపాల నుండి రక్షించుటకు చిందించిన తన పరిశుద్ధ రక్తం యొక్క విశిష్టతను ప్రకటించాలి. యేసుక్రీస్తు కోరిన కోరిక అదే! ఆ కోరికను మనం బ్రతుకులలో నెరవేర్చితిమా మనం క్రీస్తువారమే!

**మనమును బాలురమైయున్నప్పుడు లోకసంబంధమై మూలపాఠములకు లోబడి దాసులమైయుంటిమి.** ★

ఇప్పుడైతే మనం బాలురము కాక క్రీస్తునెరిగి ఆయన మార్గాన్ని అనుసరించువారము. మన కుటుంబాల్ని ఆయనలో పెంచుతున్నవారము. కాబట్టి ఆయనచేసిన 'మహాఘనకార్యం' అనగా 'చిందించిన పరిశుద్ధరక్తం' యొక్క గొప్పతనాన్ని, దాని అవసరతను, ఎరుగని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు మన కుటుంబం యావత్తూ శ్రమించాలి.ఏవో కొన్ని దినాలు నామకార్థంగా గాక 'ప్రతి దినం' ఆ రక్తం యొక్క శ్రేష్టతను లోకానికి తెలియజెప్పాలి. అట్టివారే **సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు.** అన్న దేవుని మాటను తమ బ్రతుకున నెరవేర్చుకోగలరు. అందు మనమున్నందుకు 'దేవునికి స్తోత్రము'.

**లోకోక్తులు**

➤ **అడగకుండానే చెప్పడం అవివేకం. అడిగితే తెలిసి చెప్పకపోవడం అహంకారం. - స్వామి వివేకానంద.**

➤ **'ఇరవై ఏళ్ళప్పుడు సాహసం, ముప్పైలలో శక్తి, నలభైలలో సంపద యాభైలలో వివేకం లేనివారికి అవి ఎప్పటికీ ఉండవు.**

➤ **నువ్వు ధైర్యంగా ఒక్క అడుగు ముందుకువేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది.**
**- రవీంధ్రనాథ్ ఠాగూర్**

➤ **ఒకరిపై చాడీలు చెప్పేవారితో నీవు ఏకీభవిస్తే నీపై కూడా చెప్పడం ప్రారంభిస్తారు. - అబ్రహాం లింకన్**

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

***పాఠకులకో విన్నపం :*** **'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***ఎందుకు?! :***

**'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# అన్యాయం



**లో**కాన అన్యాయమంటే న్యాయము కానిదని చెబుతారు. దానివల్ల జరిగే పరిణామాలు ఒక్కొక్కరి జీవితాన ఒక్కోలా ఉంటాయి. వాటివల్ల కొందరు పాఠాలు నేర్చుకుంటే మరికొందరు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుంటారు. ఏదేమైనా 'అన్యాయం' జరిగిన వారిని చూచి సానుభూతితో స్పందించే వారు నేడెక్కువగానే ఉన్నారు. అందుకు సంతోషం. అలా స్పందించే వారెక్కువలేని రోజులు గతంలో అనేకమున్నట్లు చరిత్ర చెబుతుంది. అందుక్కారణం ఆ యా కాలాల్లో పాలకుల్లో గల వైఖరే. దాన్నెదిరించే తెగువ అప్పటి వారికి లేకపోవచ్చు. నేడు మనకట్టి స్థితిగాని పరిస్థితులుగాని లేవు. ఇందుకు నిదర్శనంగా దేశాన జరుగుతున్న సమ్మెలు, చర్చలు, దీక్షలను చూస్తున్నాం. 'అన్యాయం' జరిగిందనే విషయం బయటపడడంతోటే నాయకులు, వారి అనుచరులు, జనం వీధుల్లోకొచ్చేస్తున్నారు. గగ్గోలు పెట్టేస్తున్నారు. 'అన్యాయం' జరిగేందుకు గల కారణం ఎరిగి మరి భవిష్యత్తులో జరగకుండేట్లు ఏంచేయాలన్న దానిపై మాత్రం ఎవరూ ఏకీభవించట్లేదు. అందుకు తగ్గ చర్యలు తీసుకొనుటలో సఫలీకృతులవట్లేదు. ఈ స్థితి మారాలి. 'అన్యాయం' తెలియాలంటే ఎవరో ఒకరు దాన్ని అనుభవించాలి. మరెవ్వరూ భవిష్యత్తులో అలా అన్యాయానికి గురికారాదన్న సంకల్పంతో అందరూ ఏకీభవించాలి. అపుడే 'భావితరాలు' అన్యాయమంటే ఎంటో ఎరుగని తరాలుగా ఉంటాయి. అదే మనం మన తర్వాత తరాల వారికిచ్చే కానుక కావాలి. వారసత్వ సంపదలో ఇటువంటివెన్నో చేరాలి.

ఇక ఆధ్యాత్మికంగా చూస్తే దేవుడు దీర్ఘశాంతుడై ఎన్నో వందల సంవత్సరాలు వేచి, తమ తోటి జనాంగానికి ప్రకటించేందుకు రాజులు, యాజక, పండిత, పామరులను ఏర్పరచుకొని వారిచే తన చిత్తాన్ని వ్రాయించి భద్రపరచారు. అది నేడు మన చేతుల్లో పరిశుద్ధ గ్రంథం రూపాన ఉంది. దాన్ని చదివి గ్రహించకపోవుట, నేర్చుకొనుటకు ఉత్సుకత చూపకపోవుట, ధ్యానించకపోవుట, తదనుగుణంగా జీవించకపోవుట మరెంతో 'అన్యాయం'! అవునోకాదో ఓసారి ఆలోచించండి. దేవుడు దీర్ఘశాంతుడేగాని శాశ్వతశాంతుడు కారు. దైవోగ్రత మీదకు రాకముందే జాగ్రత్తపడి పరిశుద్ధ గ్రంథంను నేర్చుకోవాలి. తద్వారా దేవుడెట్టి మహిమ, శాంతి సమాధానాలు, ఐశ్వర్యానందాలు ఇస్తారో ప్రత్యక్షంగా జీవితాల్లో చూడగలం. ఇది నాబోటి వారనేకుల సాక్ష్యం. పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుని ఎరుగుట మనకెంతో ఆశీర్వాదం. తద్వారా మనం 'అన్యాయానికి' బహుదూరం! అందుకు 'దేవునికి స్తోత్రం'.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేవుని దీర్ఘశాంతం.. ఎంతవరకుంటుంది?

**దే**వుడు ఏ పనినైనా ఎంతో ఉన్నతంగా ఆలోచించి చేస్తారని పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి తెలుస్తుంది. రాబోవుతరం వారు ముందు తరాల వారి చెడుతనము చూచి చెడిపోతారేమోనని ఆ తరాల వారిని నోవాహు కాలంలో నాశనం చేశారని, తరువాత వచ్చిన వారును చెడిపోయినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. నోవహు దినములలో జలప్రళయం వచ్చిన తరువాత వారి కుటుంబం విస్తరించి దేశాలుగా విభజించబడింది.

**ఏలయనగా ఇతని దినములలో భూమి దేశాలుగా విభాగింపబడెను. ★**

దేశాలుగా విభజింపబడిన తరువాత వారు భూమ్యంతట వ్యాపించి స్థిరపడినట్లు, వారందరి భాష ఒకటిగా ఉన్నట్లు కూడా పరిశుద్ధ గ్రంథంలోనే చూస్తాం.

**జలప్రవాహము గతించిన తరువాత వీరిలో నుండి జనములు భూమి మీద వ్యాపించెను.**

**భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. ★**

దేవుడు భూమిని నిండించి విస్తరించి కొనుడని అంటే వారు మనం ఒక్కచోటనే ఉండి పెద్దగోపురం కట్టి అందులో ఉందామని దేవునికి వ్యతిరేకమైన పనిచేయడానికి పూనుకొన్నారు.

**మనము భూమియందంతట చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా ★**

వెంటనే దేవుడు వారిలో ఒకరి భాష ఒకరికి అర్థంకాకుండా తారుమారు చేశారని పరిశుద్ధ గ్రంథం స్పష్టంచేస్తుంది.

**దానికి బాబెలు (తారుమారు) అను పేరుపెట్టిరి. ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను. ★**

అప్పటి కాలంలోగల ప్రజలను దేవుడు చెదరగొట్టి వివిధ ప్రాంతాలకు పంపించి, వారికి వెన్నంటే ఉండి ఏవేవికావాలో సమకూరుస్తూనేవున్నారు. వారి నుండి వచ్చినవాడే అబ్రాహాము. దేవుడు తనకొరకు ఒక జనాంగం ఏర్పరచుకొని వారి ద్వారా దేవుని గురించి తెలియని వారికి తెలియజేయాలని అనుకున్నారు. దానికి మూలపురుషునిగా అబ్రాహామును ఏర్పరచుకొని, ఆయనకు వృద్ధాప్యంలో ఒక కుమారుని (ఇస్సాకు) దయచేసి, ఇస్సాకు రెండవ కుమారుడైన యాకోబు (ఇశ్రాయేలు)కు 12మంది కుమారులను 12 గోత్రాలుగా చేసి, దేవుని గురించి తనకొక జనాంగంగా ఏర్పరచుకొన్నారు. వారు కూడా దేవున్ని సంతోషపెట్టలేకపోయారు. చివరకు బానిసరికంలోకి వెళ్లిపోయారు. 430 సంవత్సరాలు ఐగుప్తీయులకు బానిసలుగా ఉండిపోయారు. వారు బానిసలయిన తరువాత దేవునికి మొర్రపెట్టడం మొదలుపెట్టారు. దేవుడు ప్రేమ చూపేవారు గనుక బానిసలుగావున్నవారిని విడిపించాలని అనుకున్నారు. దానికి దేవుడు ఒక వ్యక్తిని అనగా మోషేను ఏర్పరచుకొని, పుట్టినప్పుడే ఎన్నో అడ్డంకులు వచ్చినా విడిపించి, ఐగుప్తీయుల రాజు దగ్గరే అతని పెంచి పెద్దచేసారు. ఆ రాజు దగ్గర్నుంచే తన వారిని విడిపించి బయటకు తీసుకుని వచ్చేందుకు మోషేను దేవుడెలా వాడుకున్నది తెలిసిందే.

ఇంత చేసిన దేవుడ్ని వారు నడిచిన దారుల్లో అపహసించినట్లు, హేళన చేసినట్లు, సణుగుకొన్నట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. అయినా వారికి ఏమి కావాలో దేవడు వారికవి ఇస్తూనేవున్నారు. చివరకు వారిని దేవుడు అరణ్యంలో నాశనం చేసి కొంతమందినే 'కానాను' అనే ఊరికి తీసుకెళ్లినట్లు చూస్తాం. ప్రారంభంలో దేవునికి వారిమీదవున్న ప్రేమ చివరివరకు లేకపోవుటకు, దేవునికి వారిపైకోపం వచ్చుటకు కారణం వారే! దేవునికికూడా దీర్ఘశాంతం కొంతవరకే! మన విషయంలో కూడా అంతే!

మన ప్రారంభంలో కూడా దేవుడు మన మీద ఎంతో ప్రేమను చూపించి ఏది కావాలంటే అది ఇస్తుంటారు. ఆ ప్రేమను చివరివరకు మనం చేయు పనులను బట్టికాపాడు కోగలిగితే నిత్యరాజ్యం తప్పకుండా మనకు ఇస్తారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

## బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో
# 'పాస్టర్స్ & లీడర్స్ కాన్ఫరెన్స్ 2019'




తగరపువలస, విశాఖపట్నం : 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' అధినేత బిషప్ ఎం.మోహనరావు ఉత్తరాంధ్ర జిల్లా నాయకులు, సేవకులతో ఓ సదస్సును జనవరి 30వ తేదీన జరిపారు. ఈ సదస్సులో నాయకులకు, సేవకులకు ఉండవలసిన ముఖ్య లక్షణాలను గురించి వివరించారు. అందు అనేక అనుభవాలను గురించి పంచుకున్నారు. మీరు కూడా ఎన్నో ఒడుదుడుకులను దాటుకొనే సేవచేస్తున్నారని తెలుసు, కాని ప్రస్తుత దినాల్లో సేవలో కాస్త క్లిష్టతరమైన పరిస్థితులు నెలకొనుట చూస్తున్నాం. కాబట్టి ప్రార్థనాపూర్వకంగా మరింత సిద్ధపాటుతో సేవ జరిగించాలని ఆయన కోరారు. తదనంతరం అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేసారు. తగినవిధంగా అందర్నీ సత్కరించారు. అందరూ చేస్తున్న సేవలకోసం ప్రార్థించారు బిషప్ ఎం.మోహనరావు దంపతులు.





## చర్చ్ నిర్మాణాల్లో...
# 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్'






తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో సంఘ నిర్మాణాలుగావిస్తూ సేవకులను బలపరుస్తూ ముందుకు సాగుతున్నారు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్' డైరెక్టరు బిషప్ ఎం.మోహనరావు. ఆ విధంగా వారు ఇప్పటికి 50 చర్చ్‌ల వరకు నిర్మాణాలుగావించారు. రాబోవు రోజుల్లోనూ మరిన్ని సంఘ నిర్మాణాలు గావించేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు బిషప్ ఎం.మోహనరావు దంపతులు. సంఘ నిర్మాణాలే గాక సేవకుల సదస్సులు, సభలు, సువార్తలు చేస్తూ ఆ యా ప్రాంతాల్లో క్రీస్తుని ప్రకటిస్తున్నారు. ప్రతీనెల సంపూర్ణ రాత్రి ప్రార్థన నిర్విఘ్నంగా జరుపుతున్నారు. అందు పాల్గొన్నవారిని తమ ప్రార్థనా సహకారాలతో బలపరుస్తున్నారు. అనేక ప్రాంతాల్లో అలవరమున్న చోటల్లా బోరుబావులను వేయిస్తూ ఆ యా ప్రాంతీయుల మన్ననలను పొందుతున్నారు. రాజకీయ పార్టీల బేధ లేకుండా అందరితోనూ కలుపుగోలుగా ఉంటూ అందరి యొద్ద మంచి సాక్ష్యం పొందుతున్నారు బిషప్ ఎం.మోహనరావు దంపతులు. వారి సేవలు మరింత విస్తృతమవ్వాలని కాపర్లు వారికోసం ప్రార్థిస్తారు.






## మీటింగులు హంగామాలతో జరిపేందుకు అంత డబ్బెక్కడ నుంచి వచ్చింది?!
# విశ్వాసులూ..! ఆలోచించండి!



బ్రదర్ పి.జోషి
హైద్రాబాద్

● బైబిల్లో రాయబడిన సిద్ధాంతములు తప్ప మానవుడు కల్పించిన పద్ధతులలో ఎన్నడూ రాజీపడవద్దు. ఏ కూటములకంటే, ఆ కూటములకు వెళ్ళవద్దు. డబ్బులిచ్చి, లారీలు, బస్సులు పంపించే కూటములకు అసలు వెళ్ళవద్దు. దయచేసి నా మటవినండి. అంత డబ్బు ఖర్చు పెట్టడానికి ఆ డబ్బు ఎక్కడ నుంచి వారికి వచ్చింది? వారు ఆగర్భ శ్రీమంతులా? ఆ డబ్బుతో పేదవారికి సహాయము చేయవచ్చుకదా. ఆసుపత్రులకు కూడా వెళ్ళటానికి గతిలేక ఎంతోమంది మరణిస్తున్నారే అటువంటి వారికి సహాయము చేయవచ్చుకదా! ఎంతో తెలివితేటలు కలిగిన బిడ్డలకు చదివించేవారు లేక ఫీజులు కట్టలేక చదువులు మానివేస్తున్నారు. అటువంటి వారికి సహాయము చేయవచ్చుకదా! నశించు ఆత్మలను ప్రభువు దగ్గరకు నడిపించటానికి పల్లెలకు, తండాలకు వెళ్ళాలిగాని, వారికి డబ్బు ఇచ్చి సౌకర్యాలు కలిగించి నీ దగ్గరకు రప్పించుకుని సువార్త చెప్పడం సరైన పద్ధతికాదు. ప్రభువువారు గ్రామ గ్రామాలు కాలినడకను తిరిగారు ఆదిమ అపొస్తులులు, మిషనరీలు ప్రాణాలుత్యాగము చేసి సువార్తను ప్రకటించారు. వారి మాదిరిని అనుకరిద్దాం. మన రాష్ట్రంలోనే ఇంకా అనేక పల్లెలకు తండాలకు సువార్త వెళ్ళలేదు. అటువంటి ప్రాంతములకు వెళ్ళడానికి తీర్మానం చేసుకుందాం. వెళ్ళలేకపోతే వెళ్ళగలిగిన వారికి సహాయం చేద్దాం.

● దేవుని వాక్యముతో ఎక్కువ సమయం గడుపుదాం. ధ్యానిద్దాం. ప్రభువు దగ్గర నుండి సలహాలు తీసుకుందాము. దేవుని సన్నిదానములో ఎక్కువ సమయము గడుపుట ద్వారా ప్రభుని చిత్తము కనుగోవడానికి, ప్రభుని చిత్తప్రకారమే జీవించటానికి తీర్మానం చేసుకుందాం.

● యధార్థమైన దేవుని సేవను ప్రోత్సహిద్దాం. దేవుని భాగమును దేవునికివ్వటానికి యధార్థతను కలిగియుందాము.

● చేతనయినంత వరకు పేదలకు, అనాధలకు, విధవరాండ్రకు తోడ్పడుదాం.

● ప్రభువు మన ఆయుష్షును ఓ సంవత్సరము పొడిగిస్తే, కనీసము ఒక వ్యక్తినయినా యధార్థముగా ప్రభువు దగ్గరకు నడిపిద్దాం.

● ఒకవేళ కుటుంబ జీవితములో శాంతి సమాధానములు లేకపోతే ప్రభువువారి పాదముల దగ్గర ప్రతి పాపాన్ని ఒప్పుకొని సరిపడి శాంతి సమాధానములతో జీవించటానికి తీర్మానం చేసుకుందాం. భార్య భర్తల జీవితంలో అక్రమ సంబంధములుంటే వాటిని విడిచిపెడ్తానని తీర్మానం చేయాలి. భూలోకమంలో జీవించినంత కాలము యధార్థముగా ప్రభువు కొరకు బ్రదుకుదాం. ఇరుకులో విశాలత, బలహీనతలో బలము ఇస్తూ తన పరిచర్యలో ఒక చిన్న పనిముట్టుగా వాడుకొంటున్న ఆ ప్రభువుకే ఘనత, మహిమ ప్రభావములు కలుగునుగాక.

(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లోమరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో
ప్రతిదినం గుర్తుచేసుకొనే..
- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

*Website :* rajnrajscharitabletrust.weebly.com
*Email :* rajnrajscharitabletrust@gmail.com

2019 ఫిబ్రవరి 1-15 క్రైస్తవనాదు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 

## విజయనగరం జిల్లా బొబ్బిలిలో 4రోజులపాటు ఆత్మీయ ఆరోగ్యాన్నిచ్చే వాక్యంతోబాటు..
## శరీరారోగ్యాన్నిచ్చే మెడికల్ క్యాంపులతోబాటు సువార్త పరిమళాలలను జిల్లాలు దాటి వెదజల్లుతున్న

# 'కల్వరి బాప్టిస్ట్ చర్చ్' విశాఖపట్నం

మెడికల్ క్యాంప్














పాస్టర్స్ ఫెలోషిప్



సేవకుల - నాయకుల సదస్సులో కల్వరి బాప్టిస్ట్ సంఘ సేవలను వివరిస్తున్న సంఘాధ్యక్షులు రెవ.పి.వి.ప్రసాద్



సేవకుల సదస్సులో ప్రసంగిస్తున్న బ్రదర్ పి.ఉపేందర్(హైద్రాబాద్). తెలుగు రాష్ట్రాల్లో బ్రదర్ పి.ఉపేందర్ వాక్యభారం కలిగిన వ్యక్తిగా గుర్తింపునొందారు. వారితో మాకు వాక్యాన్ని వినిపింపజేసారు కల్వరి సంఘ పెద్దలు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు పాల్గొన్న సేవకులు, నాయకులుల.



బొబ్బిలిలో జరిగే సేవాపరిచర్య అన్నివిధాలా సక్రమంగా జరిగేట్లు చూసుకోడానికి మేమున్నామంటూ ముందుకొచ్చే కుటుంబంగా పేరొందింది రెవ.వింజమూరి కుటుంబం. ఈ సదస్సుకు కీర్తిశేషులైన తమ తండ్రి పేరట కట్టబడిన సంఘ భవనాన్నిచ్చి సహకరించారు.. సేవకులతో తమ అనుభవాలను చెబుతున్న రెవ.డా.వి.విజయ్‌కుమార్



## విశాఖలో 70 ఏండ్లగా ప్రభువు పరిచర్య సాగిస్తోన్న కల్వరి బాప్టిస్ట్ చర్చ్

__విశాఖపట్నం :__ 'కల్వరి బాప్టిస్ట్ చర్చ్' విశాఖలో ఓ ప్రత్యేకత కలిగుంది. అందుక్కారణం- సంఘ పెద్దలు, విశ్వాసులే! వారికి బలం సువార్తే!!


ఉత్తరాంధ్ర జిల్లాల్లోనేగాక అనేక జిల్లాల్లోగల బాప్టిస్టు సంఘాలు ఆధిపత్యపోరాటాలకు నిలయాలుగా మారుతున్న ఈ కాలంలో అటువంటివేవీ దగ్గరకు రానివ్వని సంఘంగా విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చ్ గుర్తింపునొందుట ఒకింత ఆశ్చర్యమే. 70 ఏండ్లగా నిరంతరాయ సేవలతో సాగుతూ నిర్మాణ పరంగాను మార్పులు చెందుతూ మాదిరికరమైన సేవలతో వర్ధిల్లుతోన్న సంఘంగా సాక్ష్యం పొందిందీ సంఘం. ప్రతీయేటా జిల్లాలు దాటి సువార్త సభలు, మెడికల్ క్యాంపులు, పాస్టర్స్ ఫెలోషిప్‌లు నిర్వహించుట సంఘానికో దీవెనగా మారిందంటారు విశాఖ విశ్వాసులు. అలాగే సంఘం తరపున పరిసర ప్రాంతాల్లో అనేక బ్రాంచ్ చర్చ్‌లను నిర్మిస్తుంటారు. మరికొన్ని ప్రాంతాల్లోనున్న చర్చ్‌లను అడాప్ట్ చేసుకొని అభివృద్ధి చేస్తారు.. ఆదరణగా నిలుస్తారు. సువార్తకు అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి అనేక వాహనాల్లో వెళ్తూ సువార్త అందని మారుమూల ప్రాంతాలకు సహితం సువార్తను అందిస్తుంటారు. అదే వారికి బలం.. ఘనం!

ఆ ఒరవడిలో సాగినవాటికి రుజువే ఈ సంవత్సరం నాలుగురోజులపాటు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగిన వాటికి సంబంధించిన చిత్రాలు.

విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చ్ చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని, సంఘ పెద్దలు చూపుతున్న ఐక్యత మరనేకులకు మాదిరి కావాలని, రానున్న రోజుల్లో సంఘం తరపున సంఘపెద్దలు, విశ్వాసులు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఈ విషయాలు విన్న విశాఖ నాయకులు, సేవకులు, విశ్వాసులు ప్రార్థిస్తున్నారు.

# ప్రకటన గ్రంథము 18

'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

## 9వ అధ్యాయము

అయిదవ బూర ఊదినపుడు ఆకాశవ9వ అధ్యాయము నుండి భూమి మీద ఒక నక్షత్రము రాలుట మొదటి వచనములో చూచుచున్నాము. ఈ నక్షత్రము ఒక తెలివి మరియు జ్ఞానముతో కూడిన వ్యక్తి అయియున్నాడు. మొదటి రెండు వచనములలో ఈ నక్షత్రమును సంబంధించి అతడు అని వ్రాయబడియున్నది. అగాధము యొక్క తాళపు చెవి ఇతనికి ఇయ్యబడెను కనుక ఇతడు తెలివి జ్ఞానములు కలిగినవాడు.

సాతాను యొక్క దూతలు కూడ ఆకాశ నక్షత్రము (దూత) అతడు పడ్రోయబడిన దూత సూచించబడలేదు. ఆకాశమునుండి దిగి రాలిన దూత అగాధము అనగా ఆకాశమునుండి దిగి వచ్చిన దూత అగాధమును తెరిచి అందులోనున్న మిడతలను బయటకు భూమి మీదకు రానిచ్చెను కనుక ఆకాశమునుండి రాలిన దూత అనగా ఇతడు దేవుని పరిశుద్దుదూతలలో ఒకడు. ఇతనికి అగాధము యొక్క తాళపు చెవి ఇయ్యబడెను కనుక ఇతడు నమ్మదగిన దేవుని దూత. ఇతడు ఒకవేళ పడ్రోయబడిన సాతాను దూత అయియున్న యెడల అగాధమునందు ఉంచబడిన సమస్త దూతలను బయలు వచ్చునట్లు అనుమతించెవాడు. అగాధము నుండి బయలు వెడలిన మిడతలకు ఒక రాజు ఉన్నాడు కాని అతడు వేరోక పాతాళపు దూత అనగా సాతాను దూత (9:11). కనుక 9:1-2 నందు చెప్పబడిన దూత దేవుని దూత అయియున్నాడు మరియు 9:11 నందు చెప్పబడిన దూత సాతాను దూత అయియున్నాడు.

9:2 వచనము చదివిన తరువాత అగాధము (ూఎంం) అది ఒక వాస్తవమైన స్థలము అని గ్రహించగలము. అది కొలిమి అనగా అగ్ని చేత కాలుచున్న స్థలము. కాని బైబిలు పఠనలో వేరే స్థలములు కూడ వున్నవి. వాటిలో షియెల్ (Sheol) అను స్థలము ఒకటి రెండవది హేడ్స్ (Hades) మూడవది టార్టరస్ (Tartarus) నాలుగవది గెహెన్నా (Gehenna) అయిదవది అగ్నిగుండము (Lake of fire).

9:3 ప్రకారము అగాధమునుండి మిడతలు బయటకు వచ్చెను. కాని ఈ మిడతలు శుభ్రముగా ఉండునట్టి సామాన్యమైన మిడతలు. సామాన్యమైన మిడతలు బాప్తిస్మమిచ్చు యోహానునకు ఆహారమైయుండెను (మత్తయి 3:4, మార్కు 1:6, లేవికా 11:22, ప్రసంగి 12:5) 9:3 మరియు 9:7 నందు చెప్పబడిన దూతలు సామాన్యమైన దూతలు కావని ఈ క్రింది విధముగా ఋజువు పరచగలము.

అవి గడ్డికైనను ఏ మొక్కలకైనను మరి ఏ వృక్షముకైనను అవిహాని చేయవు
(9:4) నిర్గమ 10:3-20 నందు ఐగుప్తు దేశములో 8వ తెగులు గురించి
వ్రాయబడినది అచ్చట వ్రాయబడిన సామాన్యమైన మిడతలు వృక్ష ఫలములను,
చెట్లను పొలముల కూరను మరియు పచ్చగా నున్న అంతటిని తిని వేసెను.

కాని 9:4 లో వ్రాయబడిన మిడతలు గడ్డికైనను మొక్కలకైనను వృక్షముకైనను హాని చేయనవి కావు. ఈ మిడతలు అగాధమునందలి పెద్ద కొలిమిలోనుండి పొగ యందు చచ్చునవికావు (9:2-3) పాతాళపు దూత ఈ మిడతలకు రాజుగా ఉన్నాడు (9:11) సామాన్యమైన మిడతలకు రాజు లేడు (సామెతలు 30:27). ఈ మిడతలు పాతాళములో పడ్రోయబడిప దయ్యములు (లూకా 8:29-31). సామాన్యమైన మిడతలను మానవులు చంపగలరు. కాని అగాధమునుండి వచ్చుచున్న మిడతలను మానవులు చంపజాలరు. ఈ మిడతలు తమకు ఆజ్ఞాపించబడిన పనులను చేయుటకు సామర్థ్యము మరియు జ్ఞానమును కలిగియుండి తమ నాయకుని వెంబడించునవి (9:4-6, 9:11).

9:7-9 వచనములయందు దయ్యముల ఆకారమును చూడగలము కనుక ఇవి వాస్తవముగా ఆత్మ స్వరూపములో ఉన్న నిజ జీవులు దేవుడు అవిధేఉలైన వారిని మాత్రమే బంధకములో ఉంచుతాడు. ఈ మిడతలు బంధకములలో ఉన్నందున వీరు ఇది వరకు తాము చేసే పాపమును బట్టియు అవిధేయతను బట్టియు బంధకములలో ఉన్నారు (9:1-3).

ఈ మిడతలను మానవులు చూడగలరు మరియు వాటి రెక్కల ధ్వని మానవులు వినగలరు (9:9) ఈ మిడతలు మానవులు తాకగలవు (9:5) కనుక ఈ మిడతలు సూచన చెప్పబడినవి కాక ఇవి నిజమైన ఆత్మ జీవులు అని గ్రహించగలము. 9:4 ప్రకారము ఈ మిడతలు దేవుని ముద్రలేని వారికి హాని చేయునవి అనగా ముద్రించబడిన వారికి హాని చేయవు 7:1-8 మరియు 14:1-5 ప్రకారము ముద్రింపబడినవారు అనగా 144000 మంది యూదులు. ఈ 144000 మంది దేవుని చేత ముద్రింపబడిన వారు కనుక అయిదవ బూర ఊదినపుడు (9:12) వీరికి హాని కలుగదు. దీని వలన ఈ అయిదవ బూర మరియు ఆరవ బూర ఊదు సమయమున 144000 మంది ఇంకను ఈ భూమిపై జీవింఇయుంటారని దీని ద్వార గ్రహించగలము.

9:11 నందు మిడతలకు పాతాళపు దూత రాజుగా ఉన్నాడు. ఈ పాతాళపు దూత మిడతలకు ఏమి ఆజ్ఞాపించునో ఆ ఆజ్ఞలను 9:4 నందు చదువగలము మరియు ఈ పాతాళపు దూత ఆజ్ఞ అనుసరించి ఈ మిడతలు ముద్రలేని మనుష్యులను ఏలాగు బాధించునో 9:5-10 నందు చదువగలము. ఈ పాతాళపు దూత పేరు గ్రీకు భాషలో అపొల్లుయోను అనగా నాశనము చేయువాడు. అగాధమునందున్న మిడతలు అనగా దయ్యములు ఎప్పుడు సృష్టించబడెనో మరియు వారి మొదటి స్థితి ఏమయియుండెనో మరియు వారు ఎట్టి పాపము చేయుట వలన వారు అగాధములో బంధించబడిరో మనకు తెలియదు. కాని దేవుడు సమస్త జీవులను సృష్టించునపుడు పాపము లేనివిగా వాటిని సృష్టించెను కాని పాపము చేయకుండుటకు మరియు పాపము చేయుటకున్న స్వాతంత్ర్యమును దేవుడు తాను సృష్టించిన జీవులకు ఇచ్చాడు.

9:12 నందు మొదటి శ్రమ గతించెను; ఇదిగో మరి రెండు శ్రమలు ఇటు తరువాత వచ్చును అని చదువుచున్నాము. అనగా 8:13 నందు వ్రాయబడిన ప్రకారము మొదటి 'అయ్యో' గతించెను, ఇంకను రెండు అయ్యోలు అనగా ఇంకను రెండు శ్రమలుసంభవించనైయున్నవి అని అర్థము. 9:13-21 నందు ఆరవ బూర ఊదునపుడు రెండవ సారి 'అయ్యో' అని చెప్పబడిన శ్రమ సంభవించును (8:13) ఇట్టి సమయమున అగాధమునుండి వెడలి వచ్చిన 20 కోట్ల దయ్యములు మనుష్యులు మూడవ భాగమును సంహరించబడుదురు.

9:14 ప్రకారము దేవుని యెదుట ఉన్న సువర్ణ బలిపీఠము యొక్క కొమ్ముల నుండి ఒక స్వరము చెప్పు మాటలను చదువుచున్నాము. ప్రకటన గ్రంథములో గుర్తు తెలియని స్వరము అనేక చోట్ల చదువగలము. ఉదాహరణకు ఈ దిగువ వ్రాయబడిన వాక్య భాగములలో గుర్తు తెలియని స్వరముల గురించి చదువగలము. 5:2, 6:6, 7:2, 8:13, 10:4, 10:8, 11:12, 12:10, 14:7, 8, 9, 13, 15, 16:1, 17, 18:2, 4, 17, 19:5, 21:4. మరియు ఈ దిగువ వ్రాయబడిన ఇతర వాక్యభాగములలో చెప్పబడిన స్వరము క్రీస్తు స్వరముగా గుర్తించగలము. 1:10-15, 3:20, 4:1, 10:3, 11:3

9:14 ప్రకారము పరలోకమందు దేవుని యెదుట సువర్ణ బలిపీఠము ఉన్నట్లు గమనించగలము. మరియు ఈ బలిపీఠమునకు ఇంగ్లీషు బైబిలు ప్రకారము నాలుగు కొమ్ములున్నట్లుగా గమనింపగలము. మోషే తాను పరలోకమందు చూచిన సువర్ణ బలిపీఠము నమూన ప్రకారము ఈ లోకమందు సువర్ణ బలిపీఠము చేయించెనని మనకు తెలిసి యుండుట అవసరము (హెబ్రీ 8:5, 9:23, నిర్గమ 30:1-18, 37:25-28)

9:14ప్రకారము సువర్ణ బలిపీఠము యొక్క కొమ్ములనుండి వచ్చు స్వరము యుఫ్రటీసు అను మహా నది యొద్ద బందింపబడియున్న నలుగురు దూతలను వదలిపెట్టుమని చెప్పుట గమనించగలము. ఈ దూతలు బందింపబడియుండుటను బట్టి వీరు పడ్రోయబడిన సాతాను దూతలు అని చెప్పగలము. దేవుని మంచి దూతలు ఎపుడును బంధకములో ఉండరు. ఈ నలుగురు దూతలు 20 కోట్ల దయ్యముల సైన్యమునకు నాయకులుగా ఉన్నారు. ఈ దయ్యముల గుఱ్ఱములపై సవారీ చేయుచున్నారు. నేడు ఈ దయ్యములు అగాధములో బందింపబడియున్నారు. ఆరవ బూర ఊదునపుడు వీరు అగాధము నుండి విడుదల పొందుకుంటారు. 8:13 లో చెప్పబడిన మూడు అయ్యో అనునట్టి శ్రమలలో రెండవ అయ్యో అనునట్టి శ్రమ వీరి ద్వార సంభవించును (9:12, 11:14, 12:12) నలుగురు దూతలకు 20 కోట్ల సైన్యము కలదు. అనగా ప్రతి ఒక దూత 5 కోట్ల దయ్యముల సైన్యమును కలిగియుండును. ఈ నలుగురు దూతలు భూమి నలువైపులను వెళ్ళి మనుష్యులలో మూడవ భాగమును సంహరించెదరు (9:15, 9:18). శ్రమల కాలములో దేవుని తీర్పు జరుగు సమయములో యుఫ్రటీసు నది పేరు చెప్పబడుట గమనార్హము (9:14, 16:12-16, యిర్మీయా 46:4-10) ఈ నలుగురు దూతలు భూమియందలి మూడవ భాగము ప్రజలను ఒక నిర్ణీత గడియలో చంపెదరు (9:15 ఇంగ్లీషు బైబిలు కింగ్ జేమ్స్ వర్షన్) ఇచ్చట ఉన్న 20 కోట్ల సైన్యము అగాధము నుండి వచ్చిన దయ్యములు కనుక క్రీస్తు విరోధి కలిగియున్న మానవ సైన్యము కాదు. ఈ 20 కోట్ల దయ్యముల సైన్యము ప్రకృతి శరీరము కలిగిన వారు వీరికి నలుగురు సాతాను దూతలు నాయకులుగా ఉన్నారు కనుక వీరు కూడ దూతల వలన వాస్తవముగా ఉన్న వ్యక్తులు వీరు గుఱ్ఱములపై సవారి చేయుచున్నారు. మరియు మానవులను హతమార్చుచున్నారు కనుక వీరు నిజమైన వ్యక్తులు, అగాధములో ఉన్న అగ్ని మరియు పొగ వీరిని హతమార్చగలదు కనుక వీరు ప్రకృతి శరీరములు కలిగియున్నను ఆత్మ జీవులు (9:1-2, 17-18) మానవులు కూడ ఈ 20 కోట్ల సైన్యములోఒకరినైనను చంపజాలరు వీరు 17వ వచనము ప్రకారము మైమరుపులు తొడుగుకొనియున్నారు కనుక వీరు శరీరములు కలిగియున్నారు. 20 కోట్ల గుఱ్ఱముల నోటి నుండి వచ్చు అగ్ని ధూమ గంధకముల చేత మానవులు హతమార్చబడుట గమనార్హము (9:18).

(19వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

# నిన్ను చెయ్యి విడువడు; నిన్ను నాశనము చేయడు

**- ద్వితీ.కాం.4:31**

'మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరు నేటి వరకు సజీవులై యున్నారు.' – ద్వితీ.కాం. 4:4

దేవుని హత్తుకోవడమంటే నీకు, నీ దేవునికి మధ్యలో ఏ అవిధేయత ఉండకూడదు. నీవు బ్రతుకు దినములన్నిటిలో దేవునినే హత్తుకొని బ్రతకాలి. కొంతకాలము దేవుని హత్తుకొని, కొంత కాలము ప్రార్థన చేసి, కొన్ని రోజులు వాక్యం చదివి అలసిపోకూడదు. విసుకు చెందకూడదు. ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీవు దేవుని వెదికితే ఆయనను కనుగొంటావు. నీవు దేవుని విడిచిపెడితే ఆయన నీ చేయి వదిలివేస్తాడు. అందుకే దేవుని హత్తుకొని జీవించాలి. అప్పుడు ఆయన నీ చేయి విడువడు; నిన్ను నాశనము చేయడు. నీవు మొఱ్ఱపెట్టునప్పుడెల్ల నీకు సమీపముగా ఉంటాడు. నీవు కనుసైగ చేసినా ఆయనకు అర్థమవుతుంది. మాట నీ నోటికి రాకమునుపే నీకేమి కావాలో ఆయన అనుగ్రహిస్తాడు. హల్లెలూయ! రెండు మనసులు కలిసిన వారికి ఏదైనా తెలియజేయడానికి భాష అవసరము లేదని అంటారు. అంతకన్నా ఎక్కువగా మన హృదయ అంతరింద్రియములను ఎరిగిన ఇలాంటి దేవుడు ఎక్కడా లేడు.



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

'ఏలయనగా మనము ఆయనకు మొఱ్ఱ పెట్టునప్పుడెల్లా మన దేవుడైన యెహోవా మనకు సమీపముగానున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగానున్నాడు? మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న ఈ ధర్మశాస్త్రమంతటిలోనున్న కట్టడలును నీతివిధులునుగల గొప్ప జనమేది? అయితే నీవు జాగ్రత్తపడుము; నీవు కన్నులారా చూచినవాటిని మరువక యుండునట్లును, అవి నీ జీవితకాలమంతయు నీ హృదయములోనుండి తొలగిపోకుండునట్లును, నీ మనస్సును బహు జాగ్రత్తగా కాపాడుకొనము. నీ కుమారులకును నీ కుమారుల కుమారులకును వాటిని నేర్పుము.' – ద్వితీ.కాం. 4:7–9

దేవుని హత్తుకొని బ్రదుకుతూ, దేవుని నామములతో స్తుతిస్తూ, ఆయన ఆజ్ఞలను అనుసరిస్తూ, ఆయన వాగ్దానములు ధ్యానిస్తూ దేవుడు సెలవిచ్చిన మాటలను శ్రద్ధగా విన్నప్పుడు ఆయన నీ చేయి విడువడు. నిన్ను నాశనము చేయడానికి ఎవరికీ వీలుకాదు. నీకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుధము వర్ధిల్లదు. బంధువులు నీ చేయి వదలేశారని బాధపడుతున్నావా? వారు నీ చెయ్యి పట్టుకున్నది ఏదో ఒకనాడు వదిలివేయడానికే గాని నీ దేవుడు ఎన్నడు నిన్ను విడువడు, ఎడబాయడు. నేను ఎంతో మంది భక్తుల చరిత్ర, వారి ప్రార్థనా జీవితమును గూర్చి ఎన్నో పుస్తకములు చదివాను. పరిశుద్ధ గ్రంథము చదివాను గాని దేవునియందు భయభక్తులుగలవారు, ప్రార్థన చేసేవారు నాశనమయినట్లు, దేవుడు వారి చేయి విడిచినట్లు ఎక్కడా చదవలేదు. ఆయన తన భక్తులను విడువడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! దేవునికి మొఱ్ఱపెట్టువారికి, నిజముగా ఆయనకు మొఱ్ఱపెట్టువారికి దేవుడు సమీపముగా ఉంటాడు. సర్వశక్తుడు నిన్ను చేయి విడువడు. చేయిపట్టుకొని నడక నేర్పినవాడు, నిన్ను ఎత్తుకొనినవాడు అనే నామములు ధ్యానించాము. నీతి అనే బాహువుతో ఆయన ఆదుకుంటాడు. సాతాను నీ చెవిలో అబద్ధములు చెపుతుంటాడు. ప్రభువును నమ్ముకున్నావా? నీ బంధువులు నిన్ను వదిలివేసారా? నీవు ఒంటరిగా శ్రమపడుతుంటే నీ ప్రభువుకు కనికరము, జాలి లేదా? నీ ప్రభువును వదిలి నీ బంధువుల దగ్గరకు తిరిగి వెళ్లమంటాడు. మనుష్యుల ప్రేమ తాత్కాలికమైనది గాని దేవుని ప్రేమ శాశ్వతమైనది. శాశ్వతమైన ప్రేమతో ప్రేమిస్తే విడవక నీయెడల కృప చూపిస్తాడు. దేవుని వాక్యముతో సాతానును ఎదిరించాలి. నేను నమ్మిన నా ప్రభువు నన్నెన్నడు చేయి విడువడు నన్ను నాశనము చేయడు అని చెప్పాలి. మనము నిబంధన ప్రజలము. మన పితరులతో నిబంధన చేసిన దేవుడు నిత్యము ఆయన నిబంధనను జ్ఞాపకము చేసికుంటాడు.

'ఆయన నిత్యము తన నిబంధన జ్ఞాపకము చేసికొనును.' – కీర్తన 111:5

మనుష్యులు మాట తప్పుతారు. కాని దేవుడెన్నడు మాట తప్పడు. ఆయన నిన్ను చేయి విడువడు, నిన్ను నాశనము చేయడు.

'కాని నా కృపను అతనికి బొత్తిగా ఎడము చేయను అబద్ధికుడనై నా విశ్వాస్యతను విడువను. నా నిబంధనను నేను రద్దుపరచను నా పెదవులగుండ బయలువెళ్లిన మాటను మార్చను.' – కీర్తన 89:33,34

# తల్లి ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను

**- యెషయా 66:13**

'మీరు చంకను ఎత్తికొనబడెదరు మోకాళ్లమీద ఆడింపబడెదరు. ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను.' – యెషయా 66:12,13

తల్లి ఆదరించినట్లు దేవుడు మనల్ని ఆదరిస్తాడు. ఎంత మంచి ఆదరణనిచ్చే వాగ్దానము. తల్లిలేని వారికందరికి శుభవాక్కు. ఈ లోకములో తల్లిప్రేమను మించిన ప్రేమ లేదంటారు. అలాంటి తల్లయినా నిన్ను మరచిపోతుందేమో గాని నీ దేవుడు నిన్ను మరచిపోడు.

'స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైనా మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి.' – యెషయా 49:15,16

ఈ వాక్యము చదివినప్పుడు కన్నతల్లి తన బిడ్డలను ఏ విధముగా మరచిపోతుందనుకున్నాను గాని ప్రభువు కన్నులారా నాకు చూపించాడు. నేను ఆఫీస్‌కు వెళ్లే సమయములో ఎం.సి.హెచ్.చెత్తకుండీ దగ్గర జనమంతా గుంపుగూడి యున్నారు. ఏమయిందో అని నేను వెళ్లి చూసినప్పుడు అప్పుడే పుట్టిన పసికందును ఎవరో చెత్తకుండీలో పారవేశారు. ఆ బిడ్డ శరీరము మీద రక్తముకూడా ఆరలేదు. అక్రమ సంబంధముతో కన్నారేమో పరువు, ప్రతిష్ఠలు కాపాడుకోవడానికి ఆ బిడ్డను చెత్తకుండీలో పడవేశారు. ఎంత భయంకరము! హాస్పిటల్‌లో పనిచేసే నర్సులనడిగితే తెలుస్తుంది. ఎంతమంది తల్లులు కాన్పుతరువాత బిడ్డలను వదిలి వెళ్లిపోతారా. కొంతమంది ఆడపిల్ల పుడితే గొంతు నులిమి చంపివేస్తారట. కొందరు తల్లులు డబ్బుకొరకు కన్నబిడ్డలను అమ్ముకుంటారట. కొందరు తల్లులే కన్నబిడ్డలను వ్యభిచారగృహాలలో అమ్మివేస్తారట. ఎంత ఘోరము! ఎంత నిర్దాక్షిణ్యముగా ప్రవర్తిస్తున్నారు. వారు ఏ మాత్రము కనికరము, దయలేని తల్లులు.

అందుకే ప్రభువు తల్లయినా మరచిపోతుందేమో కాని నేను నిన్ను మరువను తల్లి ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరిస్తాను అంటున్నాడు. మోకాళ్లమీద ఆడిస్తానంటున్నాడు. చంకనెత్తుకుంటానంటున్నాడు. బిడ్డ ఏడుస్తుంటే ఏ తల్లి మౌనముగా ఉంటుంది. ఎన్ని పనులున్నా వాటన్నిటిని ప్రక్కనపెట్టి మొదట బిడ్డను ఎత్తికొని లాలిస్తూ బుజ్జగిస్తూ ఆదరిస్తుంది. గుండెలకు హత్తుకుంటుంది. బిడ్డ తల్లి కొరకు ఎన్ని ప్రయాసములైనా పడుతుంది. బిడ్డలను పోషిస్తుంది, కాపాడుతుంది, సంరక్షిస్తుంది, కన్నీళ్లు తుడుస్తుంది. ఇలాంటి తల్లి అయినా కొన్నిసార్లు తన బిడ్డలను ఆదరించలేని స్థితిలో ఉంటుంది. ఆమె వృద్ధాప్యములో శక్తిహీనముగా అయినప్పుడు బిడ్డలను ఆదరించలేదు. మనతల్లి మనకు ఎప్పుడూ తోడుగా ఉండదు. ఒకరోజు మనలను విడిచి మరణమవుతుంది. కాని దేవుడు నిత్యము నీకు తోడుగా ఉంటాడు. తల్లివలే నిన్ను ఆదరిస్తాడు. మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లి కొంతకాలము వరకే మనలను ఎత్తికుంటుంది మోకాళ్లమీద ఆడిస్తుంది. మనము బరువు పెరుగుతున్న కొలది పెద్దవారమవుతుంటే శారీరకమైన తల్లి ఎత్తుకోలేదు. కాని మన ప్రభువు నీవెంత పెద్దవాడివైనా, ఎంత బరువున్నా నిన్ను చంకనెత్తుకుంటాడు, మోకాళ్ల మీద ఆడిస్తాడు. తల్లి కొంతకాలము వరకే మనలను ఎత్తికుంటుంది మోకాళ్లమీద ఆడిస్తుంది. మనము బరువు పెరుగుతున్న కొలది పెద్దవారమవుతుంటే శారీరకమైన తల్లి ఎత్తుకోలేదు. కాని మన ప్రభువు నీవెంత పెద్దవాడివైనా, ఎంత బరువున్నా నిన్ను చంకనెత్తుకుంటాడు, మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లివలే ఆదరిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!

జీవితములో ప్రతి మనిషి ఆదరణ కోరుకుంటాడు. ఎవరైనా ఆదరిస్తే బాగుండునని ఆశిస్తాడు. కష్ట సమయములో దు:ఖదినములలో ప్రతి ఒక్కరికి ఆదరణ కావాలి. మన కుటుంబములో ఎవరయినా చనిపోతే, దేవుని బిడ్డలు వచ్చి ఆదరిస్తారు. మన కన్నీరు తుడుస్తారు. నా జీవితములో ఇది సంభవించింది. నా ప్రథమ కుమార్తె చనిపోయినప్పుడు నేను షాక్‌లోకి వెళ్లిపోయాను. ఏడుపు రావడము లేదు ఉలుకు పలుకు లేకుండా మౌనముగా రాయిలాగా కూలబడిపోయాను. ఎంతో గారాబముగా పెంచుకున్న నాలుగు సంవత్సరాల బిడ్డ కళ్లముందు లేదనే సంగతి తట్టుకోలేక పోయాను. కలలోకూడ ఊహించని ఆ సంఘటన నా జీవితమునే మార్చివేసింది. ఆ బిడ్డ ఆడుకున్న బొమ్మలు, స్కూల్‌కు పంపడానికి కొన్న స్కూల్ యూనిఫాం, స్కూల్ బ్యాగ్, పుస్తకాలు అన్నీ ఉన్నాయి గాని నా బిడ్డ లేదు. 12వ తారీఖున స్కూల్‌కు వెళ్ళాల్సిన బిడ్డ 10వ తారీఖున అకస్మాత్తుగా చనిపోయింది. నా గాయము మాన్పడము ఎవరికి సాధ్యము? ఎవరు నన్ను ఆదరించి ఓదార్చగలరు? నా బిడ్డ లేని జీవితము నాకు శూన్యముగా అనిపించసాగింది. చనిపోదామని ఆత్మహత్య తలంపులతో ఉన్నాను. ఎందుకంటే అప్పుడు నేను ఈ భక్తి మార్గములో లేను. లోకముయొక్క ఆకర్షణలో ఉన్నాను. నాలో వాక్యము సమృద్ధిగా లేదు. ఇక నాకు ఈ జీవితము వద్దు చనిపోతాను అనుకున్న సమయములో దేవుని సేవకులు నన్ను దర్శించారు. నా కన్నీరు తుడిచి ఆదరించారు. ఆదరణ కరవైన ఆ సమయంలో దేవుడు తల్లివలే నన్ను ఆదరించాడు. ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మ దేవుడు క్రమక్రమముగా నా గాయము మాన్పివేశాడు. దేవుని వాక్యము నాకు నేర్పించాడు. దాదాపు 7 సంవత్సరాలు ఉదయ కాలము 4గంటల నుండి 7 గంటల వరకు పరిశుద్ధ గ్రంథము చదివాను. ఈనాడు దేవుని సేవకురాలిగా మీ ముందున్నాను. దేవునికి స్తోత్రం!

నీవు దేవుని బిడ్డవయితే శ్రమలో, దు:ఖములో ఉన్నవారిని ఆదరించాలి. పరిశుద్ధాత్మ దేవుని పని ఆదరించడమే. ఆదరణకర్త అయిన పరిశుద్ధాత్ముడు నీలో ఉంటే నీ మాటలు, నీ క్రియలు ఆదరణకరముగా ఉండాలి. అందుకే దొంగ ప్రవచనములు చెప్పేవారిని నమ్మద్దని సంఘములో ఖచ్చితముగా బోధిస్తాను. ప్రవచనములు ఎప్పుడూ ఆదరించేవిగా, క్షేమాభివృద్ధి కలిగించేవిగా ఉండాలి గాని నిన్ను నశింపజేసేవిగా ఉండకూడదు. దేవుడు జీవము, సమృద్ధియైన జీవమివ్వడానికే ఈ లోకానికి వచ్చాడు. నశించినదానిని వెదకి రక్షించడానికే ఈ భూమిమీదకు వచ్చాడు. 'ఆదరణకర్త' ఆయన నామము. ఆయన మన ప్రాణమును ఆదరిస్తాడు.

'ఆదరణ' దేవుని సన్నిధిలోనే దొరుకుతుంది. గుండె చెదరిన వేళలలో సమస్యలతో కృంగిపోయినప్పుడు, ప్రేమించినవారే మోసగించినప్పుడు కష్టపడి కని పెంచి పెద్ద చేసిన బిడ్డలే ఎదురు తిరిగినప్పుడు, నమ్ముకున్నవారు నిన్ను విడిచిపెట్టినప్పుడు నీకు ఆదరణ కావాలనిపిస్తుంది. అనుకొనని పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు, ఊహించని సంఘటనలు జరిగినప్పుడు కుప్పకూలిపోతాము. అటువంటి సమయంలో ఆదరణ ఎంతో అవసరము. ఆదరణ మీకెక్కడా దొరకదు. దేవుని సన్నిధిలోనే మీరు ఆదరింపబడతారు. ఒకని తల్లి వానిని ఆదరించినట్లు దేవుడు మిమ్మును ఆదరిస్తాడు.

ఒకసారి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడు ప్రార్థనకు వచ్చాడు. యౌవనబిడ్డ. అన్య కుటుంబమునకు చెందినవాడు. ఆయన తనకు కలిగిన అనారోగ్యమును గూర్చి ఎవరికీ చెప్పుకోలేదు. ఆదరించేవారు లేరు. నేను ఆదరించి ప్రార్థన చేసి పరిశుద్ధ గ్రంథము ఇచ్చాను. ఆ బిడ్డ ప్రతివారము మందిరమునకు వస్తున్నాడు. దేవుని వాక్యము వింటున్నాడు. ప్రభువు నిన్ను స్వస్థపరుస్తాడని నమ్ముతున్నావా? అని అడిగితే నమ్ముతున్నాను అన్నాడు. భయంకరమైన భయంకరమైన ప్రమాదకరమైన లోకము. దేవుని బిడ్డలకున్న భద్రత ఎవ్వరికీ లేదు. నీవు ఏ పాపము చేయకున్నా, ఎయిడ్ వ్యాధి కలిగిన వ్యక్తికి ఇచ్చిన ఇంజక్షన్ నీకిస్తే నీకు కూడా వ్యాధి సోకుతుంది. ప్రార్థన చేసేవారికి ఏ కీడు తగులకుండ దేవుడు కాపాడుతాడు.

'సమస్తమైన ఆదరణకు ఓర్పునకు కర్తయగు దేవుడు, సమస్తమైన ఆదరణను అనుగ్రహించే దేవుడు' అనే వాక్యము ధ్యానిస్తున్న నీకు ఆదరణ కరవైందా? అప్పులలో కూరుకుపోయాను, నన్ను అర్థము చేసికొని సహాయము చేసేవారు లేరు, ఆదరించేవారు లేరు అని అనుకుంటున్నావా? దేవుడు నిన్ను ఆదరించి నీకు సహాయం చేస్తాడు. కొంత మంది తెలివిలేని స్త్రీలు భర్త కష్టార్జితము వృథాగా ఖర్చు చేస్తారు. అప్పుచేసి 20వేల చీర కొంటారట, అప్పుచేసి పండుగ ఆర్భాటముగా చేసికుంటారట. వివేకములేని సుందర స్త్రీ పందిముక్కున ఉన్న బంగారు కమ్మివంటిదని వాక్యములో ఉంది. మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకుతుంది. నీకు కలిగిన కొంచెములో ప్రార్థనా పూర్వకముగా తృప్తిగా జీవించడము నేర్చుకోవాలి. కొంతమంది స్త్రీలు కష్టపడి సంపాదిస్తే పురుషులు వ్యయపరుస్తారు. త్రాగుడు, పేకాటవంటి వ్యసనములకు బానిసలైనందున కుటుంబము అప్పులలో కూరుకుపోతుంది. చేసిన అప్పులు తీర్చలేక ముఖము చాటు చేసికుంటారు లేకుంటే ఆత్మహత్య చేసికుంటారు. ఇటువంటి క్రమము లేని జీవితములనుకూడ ఆయన క్రమపరచడానికి శక్తిమంతుడు. ఆయన సన్నిధిలో మొఱ్ఱపెట్టు, కన్నీటితో ఆయన పాదములు తడుపు, ప్రభువా, తెలిసీ తెలియక తప్పులు చేశాను. నన్ను క్షమించు. నా ఆర్థిక ఇబ్బందులు తొలగించుమని ప్రార్థన చేయాలి. దేవుడు నీ స్థితిగతులను మార్చి క్రొత్త జీవితము నీకిస్తాడు. సమతల భూమిలో నిన్ను నడుపుతాడు. ఆయన సమస్తమైన ఆదరణను అనుగ్రహించే దేవుడు.

నీ కుటుంబములో శాంతి, సమాధానము లేదా? నింద అవమానముతో కృంగిపోయావా? నమ్మినవారు చేయి విడిచారా? దిక్కులేక ఒంటరిదానిగా మిగిలిపోయావా? ఆదరించేవారులేరని తల్లడిల్లుతున్నావా? ఈ రోజు నీకు శుభవాగ్దానము. దేవుడు నిన్ను ఆదరిస్తాడు. ఆయన దగ్గరకు రా! ఒకని తల్లి వానిని ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరిస్తానని ప్రభువు అంటున్నాడు. మిమ్మును చంకను ఎత్తికుంటాడు. మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లి వలే ప్రేమించి ఆదరిస్తాడు. యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు అంటే దేవుని సన్నిధిలోనే మీరు ఆదరింపబడతారు. దేవునికి స్తోత్రం!

## అరణ్యాన్ని విద్యారణ్యంగా మార్చిన చదువుల తల్లి...

# శ్రీమతి సత్యబాల రత్నరాజు



విశాఖపట్నం భీమిలిలో కేథరిన్ విద్యా సంస్థలు స్థాపించిన వారు – రాయి రత్నరాజు, సత్యబాల దంపతులు. వీరు ఉన్నత చదువులు చదివినవారు. దేశవిదేశాల్లో ఉన్నతోద్యోగాలు చేసినవారు. ఆ ఒరవడిలోనే విదేశాల్లోనే స్థిర నివాసం ఏర్పరచుకోగల అవకాశమున్నా.. స్వదేశంలో.. అందునా తామంత వారిగా ఎదిగిన జిల్లాలోనే స్థిరపడాలనుకున్నవారు. అందుక్కారణం – తమ ప్రాంతానికి తమ వంతుగా ఏదైనా చేయాలన్న సదాశయం పుష్కలంగా కలిగుండడమే!

విద్యావేత్తలైన దంపతులు ఈ ప్రాంతంలో విద్యాలయాలనే నెలకొల్పాలని భావించారు. అలా భావించడమే తరువాయి క్యాథరిన్ విద్యాసంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసుకున్నారు. అయితే ఎక్కడ ప్రారంభించాలన్న దానికి వారికి భీమిలి ప్రాంతం స్ఫురణకొచ్చిందట! అప్పట్లో అదో అరణ్యాన్ని తలపింపజేసేదని ఆ ప్రాంతీయులు చెబుతున్నారు. అయినాసరే వారు అరణ్యంలాంటి ఆ ప్రాంతంలోనే ఓ స్థలాన్ని తీసుకున్నారు. తద్వారా ఆ ప్రాంతంలో విద్యంటే ఎరుగని అనేక కుటుంబాలు తమ పిల్లల్ని విద్యావంతులుగా చూసుకోగలిగారు.. గలుగుతున్నారు. విద్యలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యనందించే సంస్థగా కేథరిన్ విద్యా సంస్థ గుర్తింపుకు నోచుకుంది. విద్యతోబాటు విద్యార్థుల ఆరోగ్యానికి భరోసానిచ్చే క్రీడలకూ అధిక ప్రాధ్యాన్యమిస్తున్న స్కూలుగానూ పేరొందింది కేథరిన్! అలా.. అలా.. ఆ యా ప్రాంతాల్లో అందరికీ అనుకూలంగా ఉండేట్లు ఫీజులు తీసుకోవడమేగాక బీద విద్యార్థులకు రాయితీలిస్తూ.. అనేకమందికి ఉచితంగానే విద్యనందించాలన్న కృతనిశ్చయంతో ముందుకు సాగారన్న సాక్ష్యాన్ని పరిసర ప్రాంతీయుల దగ్గర పొందారు శ్రీమతి సత్యబాల రత్నరాజు దంపతులు.

కేథరిన్ విద్యా సంస్థలు భీమిలిలో విరాజిల్లడానికి ముఖ్యకారణం శ్రీమతి సత్యబాల రాత్నరాజు దంపతులే! అరణ్యంలాంటి ప్రాంతాన్ని విద్యారణ్యంగా మార్చిన ఘనత దక్కించుకున్న ధన్యులు మా రత్నరాజు సత్యబాల దంపతులు అంటూ ఆ ప్రాంతీయుల మన్ననలనూ వారు పొందారు. అటువంటి దంపతులకూ ఎడబాటు తప్పలేదు. గత రెండు మూడేండ్ల నుంచి అనారోగ్యకారణంగా బాధపడిన శ్రీమతి సత్యబాల రత్నరాజు ఈ నెల ఐదో తేదీన కన్నుమూసారు. వారి సేవలను గుర్తు చేసుకొంటూ ఏడో తేదీన ఏర్పాటు చేసిన జ్ఞాపకార్థ కూటమిలో ఆ ప్రాంతీయులు, వారిని దగ్గర్నుంచి ఎరిగిన ప్రముఖులు, కుటుంబీకులు మరియు విద్యా సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులు శ్రీమతి సత్యబాల రత్నరాజు చేసిన సేవలను కొనియాడారు. చదువుల తల్లి ఇక లేరన్న సంగతి ఈ ప్రాంతానికే తీరని లోటనీ వారి సేవలను గుర్తుచేసుకొంటూ సాక్ష్యమిచ్చారు.

### ఆ యా సాక్ష్యాలిలా ఉన్నాయి..

శ్రీమతి సత్యబాల రత్నరాజు అక్కయ్య కుమారుడైన డా.డేవిడ్ రాయి. కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపించారు. వీరు విశాఖలోనే స్టీల్‌ప్లాంట్ దరినున్న శనివాడ ప్రాతంలో కాపరిగా సేవచేస్తున్నారు.



కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపారు రెవ.డా. డేవిడ్ రాయి.

శ్రీమతి సత్యబాల రత్నరాజు ఉంచిపోయిన సాక్ష్యాన్ని గురించి ఆహూతులకు హెచ్చరికతో వాక్యానుసారంగా వివరించారు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్' అధినేత **బిషప్ ఎం.మోహనరావు** (విశాఖ)





శ్రీమతి సత్యబాల రత్నరాజు దంపతుల కుమారుడు, జనసేన పార్టీ భీమిలి ప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారంలోనున్న ఆలీవర్ రాయి ఆమె చూపిన బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆలీవర్ రాయి గత కొన్నాళ్లుగా తమ విద్యాసంస్థలకు డైరెక్టరుగా, అలాగే క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు తమవంతు సహాయసహకారాలందిస్తున్నారు. అనేక సామాజిక, ఆథ్యాత్మిక కార్యక్రమాలనూ నిర్వహిస్తుంటారు. అందుకు అవసరమైతే ప్రభుత్వం ద్వారా సాధించేందుకు పోరాటాలు చేయడానికి వెనుకాడరన్న సాక్ష్యం కలిగున్నారు. విశాఖపట్నంలో క్రైస్తవుల సమాధుల దొడ్డికి స్థలం సాధించుటలో ఆలీవర్ రాయి పాత్రా ఎన్నదగిందన్నది క్రైస్తవ నాయకుల సాక్ష్యం.

**శ్రీమతి సత్యబాల రత్నరాజు జీవనంలోను, విద్యావ్యాప్తిలోను, సాటివారిని, విద్యార్థులను ప్రేమించుటలోను, విద్యార్థుల భావి జీవితం ఉన్నతంగా ఉండేందుకు తల్లిదండ్రులు చేయాల్సిందేంటి.. అందుకు అధ్యాపకులుగా మనం చేయాల్సిందేంటి.. తదితర అనేక రకాల అంశాలపై వారితో తమకున్న అనుబంధాలను, అనుభవాలను పంచుకున్నవారు...**
















**బిషప్ ఎం.మోహనరావు, డైట్ కాలేజి ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణరావు, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ సూర్యం, చీఫ్ కో-ఆర్డినేటర్ శ్రీమతి సౌజన్య, రెవ.డా.జోసెఫ్ మోజెస్ (విజయవాడ), అడ్వకేట్ కె.మల్లికార్జునరావు, గుంటూరు ఎ.సి.కాలేజి మాజీ ప్రిన్సిపాల్ డా.పి.ఆండ్రూస్ డా.ఆర్.జి.సంపత్, అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీమతి ప్రీతి, సీనియర్ సైంటిస్ట్ (శ్రీహరికోట) రాయి వరప్రసాద్ జనసేన పార్టీ నాయకులు (చోడవరం, విశాఖజిల్లా), శ్రీమతి ఉమాదేవి (హైద్రాబాద్), వాల్తేర్ సెమెట్రీ బోర్డ్ అధ్యక్షులు రెవ.జార్జి చీడి, శ్రీమతి శిరీష (ఆలీవర్ సహోదరి), శ్రీమతి సత్యబాల రత్నరాజు నాకు అత్తయ్య గారైనా.. వారు నన్ను కుమార్తెలా చూసుకునేవారని అలాగే మా అందరి అభ్యున్నతికై అహర్నిశలు శ్రమించుటలో అలుపెరుగక ఉండేవారని చెబుతున్నప్పుడు కన్నీటి పర్యంతమయ్యారు శ్రీమతి ఆలీవర్**





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.